హైదరాబాద్ వార్త



ఆదివారం 3, మార్చి 2013 16 పేజీలు

# తోలుబొమ్మలపై డాక్యుమెంటరీ

సైఫాబాద్, మార్చి 2 ప్రభాతవార్త: భారతదేశంలో తరతరాలుగా ప్రసిద్ధిగాంచిన తోలు బొమ్మలాట, కొయ్య బొమ్మలాటకు జీవం పోసేందుకు ఈ కళలను ప్రపంచానికి చాటి చెప్పేందుకు మ్యాజిక్ ఇన్ అవర్ హ్యాండ్స్ పేరిట ఒక డాక్యుమెంటరీని నిర్మిస్తున్నామని అర్టింగ్ మీడియా (లండన్) అధినేత విక్కి ఆర్ట్ తెలిపారు. భారతదేశ చరిత్రను, పురాణ గాథలను తోలు బొమ్మలాట, కొయ్య బొమ్మలాట ద్వారా కళాకారులు దేశ ప్రజలకు, ప్రపంచానికి తెలియజేశారని, ఇలాంటి ఆటలు ప్రస్తుతం భారతదేశంలో అంతరించిపోతున్నాయని ఆమె విచారం వ్యక్తం చేశారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్ఫూర్తి థియేటర్ సహకారంతో నిర్మిస్తున్న ఈ డాక్యుమెంటరీ 60 నిమిషాల పాటు కొనసాగుతుందన్నారు. ఈ డాక్యుమెంటరీ చిత్ర నిర్మాణం కోసం పలువురు కళాకారులను సంప్రదించి సమాచారాన్ని కూడా సేకరించామని తెలిపారు. అలాగే దేశంలో మహిళలపైజరుగుతున్న అత్యాచారాలు, దాడులు, రవాణా వ్యవస్థపైన కూడా మరొక డాక్యుమెంటరీ కూడా నిర్మిస్తున్నామని ఆమె చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో స్ఫూర్తి థియేటర్ ప్రతినిధి పద్మిని రంగరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాకారులు ప్రదర్శన నిర్వహించారు.

**Vartha March 3, 2013 Sunday Hyderabad**

## Preservation of Leather Puppetry

India, for ages remained the birthplace of traditional leather and wooden string puppetry. In order to revive the art form and make it known globally, a documentary film "Magic in our Hands" is being made by Ms. Vicky Hart-Proprietor of 'Hart in Media' company based in London. For Indians about the art forms, culture, traditions and values of life were made known by traditional puppeteers through Puppetry plays. At present, this art of being on the verge of extinction and needs protection, preservation and transformation-said Ms. Vicky Hart on Sunday at Basheerbagh Press Club at before press meet. She expressed her views and support extended by Sphoorthi Theatre, Hyderabad. Her 60 min documentary film 'Magic in our Hands' is in progress. For the same she has contacted women puppeteers in India. She also emphasized about the modern puppetry forms and its application on sexual harassment, abuses, and transportation issues addressed will be documented. Padmini Rangarajan Director of Sphoorthi Theatre also participated in the press meet. This was followed by a Puppet presentation by the Sphoorthi Theatre team.